# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 111 | పేజీలు: 4 | వెల: రూ.4/- | శుక్రవారం 19 డిసెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## తెలంగాణ గ్రూప్-3 ఫలితాలు విడుదల

హైదరాబాద్, డిసెంబర్ 18 (నమస్తే ఉదయం)

తెలంగాణ గ్రూప్-3 అభ్యర్థుల ఫలితాలు గురువారం విడుదల య్యాయి. సెలక్షన్ లిస్ట్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. గ్రూప్-3కి 1,370 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో జరిగిన గ్రూప్-3 పరీక్ష జరిగిన విషయం తెలిసిందే. జూనియర్ అసిస్టెంట్, ఎల్‌డి స్టెనో, టైపిస్ట్, జూనియర్ స్టెనోగ్రాఫర్ తదితర పోస్టులను భర్తీ చేసేందుకు నిర్వహించిన పరీక్షకు సుమారు 2.5 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు.గ్రూప్ 3 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల హాల్ టికెట్ నంబర్లు అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచింది. కోర్టులో ఉన్న పెండింగ్ కేసుల తుది తీర్పుకు లోబడి ఈ ఫలితాల ఎంపిక ఉంటుందని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. ఒక్క ఖాళీని ప్రస్తుతం విత్‌హెల్డ్ లో ఉంచింది కమిషన్.

# 2029లోనూ ఇవే ఫలితాలు

## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇవే ఫలితాలు రిపీట్ అవుతాయి

**రెండేళ్ల మా పాలన పట్ల ప్రజల్లో సానుకూలత**

**కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం ఆదరించారు**

**బిఆర్ఎస్, బిజెపి కూటమికి 3 శాతం కూడా సీట్లు దక్కలేదు**

**ఇప్పటికైనా బిఆర్ఎస్ బుద్ధిగా మసలుకోవాలి**

**మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్, డిసెంబర్ 18 (నమస్తే ఉదయం)

మూడు దశల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలను సాధించిందని.. 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతమవుతాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పార్టీ విజయం కోసం కష్టపడిన కాంగ్రెస్ కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులతో కలిసి సీఎం మాట్లాడారు.

"రాష్ట్రంలోని 12వేలకు పైగా గ్రామపంచాయతీల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగాయి. ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు అభినందనలు. 12,702 పంచాయతీలకు గాను 7,527 చోట్ల కాంగ్రెస్, 808 స్థానాల్లో కాంగ్రెస్ రెబల్స్ ఈ ఎన్నికల్లో గెలుపొందారు. మొత్తానికి 8,335 పంచాయతీలు.. 66శాతం ఫలితాలను కాంగ్రెస్, కాంగ్రెస్ రెబల్స్ సాధించారు. భారత రాష్ట్ర సమితి, భాజపా ఒక కూటమిగా ఈ ఎన్నికల్లో పోటీచేసి 3511 బీఆర్ఎస్, 710 భాజపా గెలుపొందాయి. బీఆర్ఎస్, భాజపా కూటమి మొత్తం 4,221 పంచాయతీలు (33శాతం) గెల్చుకున్నాయి. దాదాపు 146 గ్రామ పంచాయతీలు (ఒక శాతం) సీపీఐ, సీపీఎం, ఇతరులు గెల్చుకున్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన తర్వాత జరిగిన ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలు మా రెండేళ్ల పాలనపై తీర్పుగా భావిస్తున్నాం. 94 శాసనసభ నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగితే 87 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఆధిక్యం సాధించింది. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే పెద్దల సూచనను పాటిస్తాం. కానీ, ప్రతిపక్షంలో ఉన్న వారికి ఇంకా అహంకారం తగ్గలేదు. ఇప్పటికైనా ప్రజా తీర్పును గౌరవించి.. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు సహకరించాలి. పేదలకు మేం అందిస్తున్న సంక్షేమ పథకాలే మా విజయానికి కారణం. ఈ ఫలితాలను చూసి భారత రాష్ట్ర సమితి నేతలు అద్భుతం అంటున్నారు. సంతోషం.. మీరు కోరుకున్నట్టే ఈ అద్భుతం 2029లో కూడా జరుగుతుంది. 2/3 మెజార్టీతో 2029లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుంది. 1/3తో భారత రాష్ట్ర సమితి ఉంటే.. 2/3 మెజార్టీతో కాంగ్రెస్ ఉంటుంది. ఈ తీర్పు 2029లో కూడా పునరావృతం కాబోతోంది" అని సీఎం అన్నారు.

# నేను పార్టీ మారాను..... మీరు మారండి అంటే కుదరదు

**బిఆర్ఎస్ సర్పంచ్ లను ప్రలోభాలకు గురిచేస్తున్న అధికార పక్షం**

**బిఆర్ఎస్ సర్పంచ్‌లకు అండగా నేనుంటా : కార్తీక్ రెడ్డి**

శంషాబాద్ , డిసెంబర్ 18( నమస్తే ఉదయం )



బీ ఆర్ ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే గా గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరాను.... మీరు కూడా అధికార పార్టీ లో చేరండంటూ...... రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి పి. కార్తీక్ రెడ్డి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై మండిపడ్డారు. నేను మారాను... మీరు కూడా మారండి అంటే కుదరదని అన్నారు.శంషాబాద్ మండలం లో బీ ఆర్ ఎస్ సర్పంచ్ లు, వార్డు మెంబర్లు ఎమ్మెల్యే బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని, బీ ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఇప్పటికే బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టి ఆర్ రాష్ట్ర వ్యాప్తంగా లీగల్ టీమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాజేంద్రనగర్ తో పాటు రాష్ట్రం మొత్తం ఎ సర్పంచ్ కి గాని, వార్డు మెంబెర్స్ కి ఎ సమయంలో ఎలాంటి సహాయం అయిన అందించేందుకు పార్టీ సిద్ధంగా ఉందని, ఎవరు కూడ భయపడి, ప్రలోభాలకు గురికావొద్దని తెలిపారు. గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులు రాజ్యాంగం ప్రకారం వస్తాయని తెలిపారు. చట్టప్రకారం వచ్చే నిధులతో గ్రామపంచాయతీలను అభివృద్ధి చేసుకోవాలని మరో రెండేళ్లు తరువాత మన ప్రభుత్వం మే వస్తుందని అప్పుడు శంషాబాద్ మండలం లోని గ్రామ పంచాయతీ లకు నిధుల వరదలు పరిష్టామని హామీ ఇచ్చారు. శంషాబాద్ మండలం లో గెలిచిన సర్పంచ్, వార్డు మెంబర్లకు అభినందనలు తెలుపుతూ రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో మెజారిటి స్థానాలు గెలువాలని బీ ఆర్ ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం: బొంతు శ్రీదేవి యాదవ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( చర్లపల్లి డివిజన్ ) డిసెంబర్ 18 ( నమస్తే ఉదయం ):- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. గురువారం చర్లపల్లి డివిజన్‌లోని కుషాయిగూడ ప్రాంతంలో ఉన్నప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పీ హెచ్ సీ ప్రస్తుతం తీవ్ర శిథిలావస్థలో ఉందని, ఐటీ శాఖ,శాసన వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కలిసి ప్రజల సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య కేంద్ర భవనంలో అనేక చోట్ల చీలికలు, నీటి లీకేజీలు ఏర్పడి, మౌలిక వసతులు పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితి నెలకొందన్నారు. ఈ భవన పరిస్థితి అక్కడ పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది, అలాగే ప్రతిరోజూ చికిత్స కోసం వచ్చే రోగులకు భద్రత లేకుండా పోయిందని చెప్పారు. ఈ పరిస్థితి ప్రజల భద్రతకే కాకుండా, స్థానిక ప్రజలకు అందాల్సిన అత్యవసర వైద్య సేవల అందకుండా పోతున్నాయని అన్నారు. కుషాయిగూడలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పునర్నిర్మాణానికి అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని మంత్రికి వినోద్ పత్రం ద్వారా విన్నవించామని అన్నారు. అనుమతి ఇచ్చి అమలు చేయాలని మంత్రి ని వినమ్రంగా కోరినట్లు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ వెల్లడించారు.సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే కలెక్టర్, డి ఎం హెచ్ ఓ కు వెంటనే ఆదేశాలు జారీ చేసారని అన్నారు.ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్ళుగా సోనియా, రాహుల్‌లను వేధిస్తున్నందుకు నిరసన

**సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ. కేసులను కోర్టు తప్పు పట్టినందుకు**

**డిసిసి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ధర్నా**



కూకట్ పల్లి, డిసెంబర్ 18 (నమస్తే ఉదయం) నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్ళుగా కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా, రాహుల్ లపై డిడి కేసులను కోర్టు తప్పు పట్టినందుకు గురువారం డిసిసి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు మోతే రోహిత్ తో టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ తో పాటు పలువురు కార్పొరేషన్ల చైర్మన్లు యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు. ఐ నాయకులు, మైనార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హెరాల్డ్ కేసులో కోర్టుతీర్పు మోదీ-అమిత్ షాకు చెంపదెబ్బ లాంటిది

**డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్**

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18(నమస్తే ఉదయం):: నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ దాఖలు చేసిన ఫిర్యాదును కోర్టు కొట్టివేయడం నరేంద్ర మోదీ, అమిత్ షా ముఖంపై చెంపదెబ్బ లాంటిదే అని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ అన్నారు. ఈ కేసులో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవని, ట్రాన్సాక్షన్లు లేవని కోర్టు స్పష్టంగా పేర్కొన్నట్లు ఆమె తెలిపారు. ప్రాపర్టీ ట్రాన్స్‌ఫర్ గానీ, అక్రమ ఆస్తుల గానీ లేవని కోర్టు స్పష్టం చేయడంతో, బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులపై చేస్తున్న తప్పుడు కేసులు మరోసారి బహిర్గతమయ్యాయని అన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ పై కక్ష సాధింపు రాజకీయాలే లక్ష్యంగా ఈడీ ద్వారా కేసులు నమోదు చేశారని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఈసీ వంటి రాజ్యాంగ సంస్థలను రాజకీయ ఆయుధాలుగా మార్చిందని తీవ్ర విమర్శలు చేశారు. కోర్టు ఈడీకి చివాట్లు పెట్టి, ఇలాంటి నిరాధార కేసులు పెట్టవద్దని హెచ్చరించడం బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠమని అన్నారు. అయినా కూడా ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు చేయడం బీజేపీకి అలవాటుగా మారిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా, గురువారం మోదీ-అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించామని ధన్వంతి లకావత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మార్కెట్ చైర్మన్ బనుక శివ రాజ్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రమల సుధాకర్, మార్కెట్ వైస్ ఛైర్మన్ కొల్లూరి శివ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంగాల కళ్యాణి, డాక్టర్ రాజమౌళి, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్, రాష్ట్ర మైనారిటీ నాయకులు జమాల్ షరీఫ్,రాష్ట్ర నాయకులు ఉడత రవి యాదవ్, కాంగ్రెస్ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు లొక్కుంట్ల ప్రవీణ్, మైనార్టీ సెల్ జాఫర్ షరీఫ్, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మోదీ-అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన

సమ్మయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శి వంగాల మల్లారెడ్డి, ఆలేటి సిద్దిరాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు బాలరాజు గౌడ్, మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, వగలబోయిన యాదగిరి గౌడ్, రాజబోయిన లక్ష్మీ నారాయణ ముదిరాజ్, తాజా మాజీ కౌన్సిలర్లు గాదేపాక రామ చందర్, బొట్ల శ్రీనివాస్, దిశ సభ్యుడు బక్క శ్రీను, డిసిసి అధికార ప్రతినిధి వేముల మల్లేష్, చిర్రా హన్మంత రెడ్డి, బృంగి భాస్కర్, ఏఎంసి డైరెక్టర్ బోట్ల నర్సింగ రావు, కిసాన్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మోటె శ్రీను, ఆకుల లక్ష్మయ్య, పట్టణ వార్డు అధ్యక్షులు మచ్చ ప్రవీణ్, బోరెల్లి సిద్ధులు, కమాలుద్దీన్, సంజీవ రెడ్డి, భూష పర్వతాలు, ఉల్లెంగుల మధు, మిద్దెపాక స్టాలిన్, కడారు ప్రవీణ్, బిర్రు సత్యనారాయణ, యాదగిరి, సోషల్ మీడియా నాయకులు కొయ్యడ రాజు, బొల్లికుంట నరసింహులు, సుంకరి హరీష్,మహిళ కాంగ్రెస్ నాయకురాలు వేమల్ల పద్మ, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు జక్కుల అనిత, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మున్నీ బేగం, పట్టణ అధ్యక్షురాలు శ్రీలత, వార్డు అధ్యక్షురాలు నవనీత, అనిత, జోయల్ జనగామ మండల నాయకులు చిర్రా సత్యనారాయణరెడ్డి, కాముని శ్రీనివాస్, కట్ట కృష్ణా, ప్రవీణ్, మైనార్టీ సీనియర్ నాయకులు ఎండీ అజారుద్దీన్, పట్టణ అధ్యక్షులు ఇస్మాయిల్, గౌస్, ఆసిఫ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంకు విరుద్ధంగా స్పీకర్ తీర్పు





**పీరాయింపు దారులకు వ్యతిరేకం అన్న స్పీకర్ నేడు ప్రోత్సహిస్తున్నారు**

**స్పీకర్ నిర్ణయం సరైంది కాదు: కార్తిక్ రెడ్డి**

రంగారెడ్డి: డిసెంబర్ 18 (నమస్తే ఉదయం) బి ఆర్ ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీ లో చేరిన పీరాయింపు ఎమ్మెల్యేల పట్ల తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ తీసుకున్న నిర్ణయం ప్రజా స్వామ్యం కు విరుద్ధంగా ఉందని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేంద్రనగర్ ఆ పార్టీ ఇంచార్జి పెట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. రాజ్యాంగం ను అపహాస్యం చేసేవిధంగా స్పీకర్ అధికార పార్టీ కి అనుకూలంగా తీర్పు ఇచ్చారని విమర్శించారు. గతంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ ఓ ఇంటర్వ్యూ లో మాట్లాడుతూ తను పార్టీ పీరాయింపులకు పూర్తి గా వ్యతిరేకం అని ఇంటర్వ్యూ ఇచ్చిన స్పీకర్ నేడు పీరాయింపు దారులకు అనుకూలంగా తీర్పు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ప్రజల ఓట్లతో గెలిచినా ప్రజా ప్రతినిధులు ప్రజలకు జవాబు దారితనంగా ఉండాలని సూచించారు. ఏది ఏమైన స్పీకర్ తీసుకున్న నిర్ణయం రాజ్యాంగం విరుద్ధంగా వుందని ఈ నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకస్తున్నట్లు తెలిపారు.

**పీరాయింపులకు పాల్పడలేదని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రకటించాలి.**

రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ తరపున గెలిచినా ప్రకాష్ గౌడ్ పార్టీ పీరాయించి బహిరంగంగానే కాంగ్రెస్ పార్టీ లో చేరారని కార్తీక్ రెడ్డి ఆరోపించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి దమ్ము వుంటే పార్టీ పీరాయింపు లకు పాల్పడలేదని, బి ఆర్ ఎస్ పార్టీ లోనే కొనసాగుతున్నాని ప్రజల ముందుకు వచ్చి తెలపాలని డిమాండ్ చేశారు. ప్రకాష్ గౌడ్ పార్టీ మారనప్పుడు స్వాతంత్రంగా గెలిచినా సర్పంచ్లకు కాంగ్రెస్ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఎలా చేర్చుకుంటున్నారని..? ప్రకాష్ గౌడ్ కాంపౌండ్ నిండా కాంగ్రెస్ కటౌట్ ఎందుకు వున్నాయని ప్రశ్నించారు. నియోజకవర్గం ప్రజలు ప్రతి నిత్య అన్ని గమనిస్తున్నారని రానున్న కాలంలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# తెలంగాణలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బోణీ కొట్టిన ఆమ్ ఆద్మీ పార్టీ

**విలేకరుల సమావేశంలో వెల్లడించిన ఆ పార్టీలో మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు హేమ సుదర్శన్ జిల్లోజు**

హైదరాబాద్, డిసెంబరు 18 (నమస్తే ఉదయం): తెలంగాణ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఘనంగా ప్రవేశించి ఒక సర్పంచ్, రెండు వార్డ్ మెంబర్ స్థానాలను గెలుచుకుంది. ఈ విజయాలు ఆప్ చీఫ్ నేషనల్ స్పోక్స్‌పర్సన్ , తెలంగాణ స్టేట్ ఇన్‌చార్జ్, అడ్వొకేట్ ప్రియాంక కాకర్ జీ, ఇన్‌చార్జ్ కన్వీనర్ డా. దిద్ది సుధాకర్ నాయకత్వంలో సాధ్యమయ్యాయి అని ఆ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు హేమ సుదర్శన్ జిల్లోజు తెలిపారు. గురువారం లిబర్టీ సమీపంలో గల అప్ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నాయకురాళ్ళు సుధారాణి, రమ్య గౌడ్ లతో కలసి ఆమె వివరాలు వెల్లడించారు. నల్గొండ జిల్లా అధ్యక్షులు డా. ఎస్.కే.ఆర్. అంసారీ సాహబ్ నాయకత్వంలో, నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం, పెద్ద ఊర గ్రామంలో జరిగిన పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఈసమ్ రమేష్ గారు 279 ఓట్లు సాధించి కాంగ్రెస్ మద్దతు అభ్యర్థిని 3 ఓట్ల తేడాతో ఓడించి విజయం సాధించారన్నారు. నిర్మల్ జిల్లా అధ్యక్షులు జనాబ్ సయ్యద్ హైదర్ సాహబ్ నాయకత్వంలో, కుమురం భీమ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న హేమ సుదర్శన్ జిల్లోజు, సుధారాణి, రమ్య గౌడ్ లు

ఆసిఫాబాద్ జిల్లా, సిర్పూర్ నియోజకవర్గం, కౌటాల మండలం, కనికి గ్రామంలో జరిగిన వార్డ్ మెంబర్ ఎన్నికల్లో జాది విజయకాంత్ 34 ఓట్లు సాధించి బీఆర్ఎస్ మద్దతు అభ్యర్థిని 13 ఓట్ల తేడాతో ఓడించారని తెలిపారు. అదేవిధంగా, నిర్మల్ జిల్లా అధ్యక్షులు జనాబ్ సయ్యద్ హైదర్ సాహబ్ నాయకత్వంలోనే, నిర్మల్ నియోజకవర్గం/జిల్లా, నర్సాపూర్ గ్రామంలో జరిగిన వార్డ్ మెంబర్ ఎన్నికల్లో జనాబ్ సయ్యద్ హుస్సేన్ సాహబ్ 68 ఓట్లు సాధించి కాంగ్రెస్ మద్దతు అభ్యర్థిని 22 ఓట్ల తేడాతో ఓడించారన్నారు. నల్గొండ జిల్లా అధ్యక్షులు డా. ఎస్.కే.ఆర్. అంసారీ సాహబ్ నాయకత్వంలో, నల్గొండ జిల్లా నక్రేకల్ నియోజకవర్గం, చందనపల్లి గ్రామంలో జరిగిన పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో శ్రీమతి యారా లలిత గారు 371 ఓట్లు సాధించి రన్నర్-అప్ గా నిలిచారన్నారు . కాంగ్రెస్ మద్దతు అభ్యర్థితో 163 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఆప్ తెలంగాణ మాజీ స్టేట్ కన్వీనర్ బుర్ర రాము గౌడ్ నాయకత్వంలో, కరీంనగర్ జిల్లా ధర్మపురి నియోజకవర్గం, ఈతపల్లి గ్రామంలో జరిగిన పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బి. రేణుక గారు 778 ఓట్లు సాధించి రన్నర్-అప్ గా నిలిచారన్నారు. కాంగ్రెస్ మద్దతు అభ్యర్థితో 23 ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారని వివరించారు. తెలంగాణలో ఆమ్ ఆద్మీ పార్టీ వేగంగా విస్తరిస్తూ బలమైన పునాదులు వేస్తోందన్నారు .పంజాబ్‌లో ఆప్ విజయం పరంపర కొనసాగుతోందని ప్రకటించారు. ఈ విజయాలు తెలంగాణ ప్రజలు నిజంగా ఒక ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నారని, పంజాబ్ ప్రభుత్వంలో సర్దార్ భగవంత్ మాన్ సింగ్ జీ పాలన, అలాగే అరవింద్ కేజ్రీవాల్ జీ నాయకత్వంలోని చండీగఢ్ మునిసిపల్ కార్పొరేషన్ పనితీరును చూసి ఆప్‌లో ఆశను చూస్తున్నారని స్పష్టం చేస్తున్నాయి. తెలంగాణ ప్రజలు బీజేపీని పూర్తిగా తిరస్కరించి దాన్ని మూడో స్థానానికి పరిమితం చేశారన్నారు . ఇది నరేంద్ర మోదీ ప్రభుత్వంపై పెరుగుతున్న అసంతృప్తిని సూచిస్తోందని గుర్తు చేశారు. రాబోయే ఎంపీటీసీ/జెడ్పీటీసీ ఎన్నికలకు పోటీ చేయడానికి ఆప్ తెలంగాణ సిద్ధమవుతోందని తెలిపారు.

## గండిపేట ఘటనపై ఆందోళన వద్దు!.. జలమండలి వివరణ

**ట్యాంకర్ డ్రైవర్,ఓనర్ పై క్రిమినల్ కేసులు**




ఖైరతాబాద్,డిసెంబర్18(నమస్తే ఉదయం)ఉస్మాన్ సాగర్(గండిపేట)జలాశయంలో అక్రమంగా మురుగునీటిని పారబోసినట్లు ఉదయం నుంచి సోషల్ మీడియా వేదికగా ప్రచారం జరుగుతోంది.దీనిపై జలమండలి స్పందించింది.హైదరాబాద్ నగర ప్రజలకు తాగునీటిని అందించే ప్రధాన వనరు అయిన గండిపేట జలాశయంలో అక్రమంగా మురుగునీటిని పారబోయడానికి యత్నించిన ప్రైవేట్ సెప్టిక్ ట్యాంకర్‌ను జలమండలి అధికారులు పట్టుకున్నారు.ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తులపై మొయినాబాద్ పోలీసుస్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేశారు.ఈ నెల 17న తేదీన హిమాయత్ నగర్ గ్రామం వద్ద ఉన్న ఎఫ్.టి.ఎల్ పాయింట్ నంబర్ 428 వద్ద టీజీ11 టీ1833 నంబర్ గల సెప్టిక్ ట్యాంకర్ అక్రమంగా మురుగునీటిని జలాశయంలోకి వదలడానికి యత్నించినట్లు పెట్రోలింగ్ సిబ్బంది గుర్తించారు.విచారణలో డ్రైవర్ రామవత్ శివ నాయక్ (33),హిమాయత్ నగర్ నివాసి నిరంజన్ ఆదేశాల మేరకు ఈ అక్రమ పనికి పాల్పడినట్లు అంగీకరించారు.లోగో దుర్వినియోగం సదరు ట్యాంకర్‌పై ఎటువంటి అనుమతి లేకుండా జలమండలి లోగోను వినియోగించారు.ప్రజలను,అధికారులను నమ్మించి,తనిఖీల నుంచి తప్పించుకోవడానికి ఈ విధంగా మోసపూరితంగా లోగోను వాడినట్లు తేలింది.ఈ వాహనం బోర్డులో నమోదు చేయలేదు.అలాగే నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి,కఠినంగా శిక్షించాలని బోర్డు కోరింది.రక్షిత జలాశయంలో మురుగునీరు కలపడం వల్ల లక్షలాది మందికి సరఫరా అయ్యే తాగునీరు కలుషితమై ప్రజా ఆరోగ్యం ప్రమాదంలో పడుతుంది.ఉస్మాన్ సాగర్ జలాశయంలో మురుగునీటిని పారబోసినట్టు ఉదయం నుంచి సోషల్ మీడియా వేదికగా ప్రచారం అవుతోందని మా దృష్టికి వచ్చింది.ఆ నిజానికి ఒక ట్యాంకర్ క్లీనింగ్ చేసి తీసుకెళ్ళిన ట్యాంకర్ ను మా డీజీఎం పట్టుకొని ఆ మొయినాబాద్ పోలీసుస్టేషన్ లో లారీ డ్రైవర్,ఓవర్ ఇద్దరిపై క్రిమినల్ కేస్ నమోదు చేసామని అన్నారు.అలాగే జంట రిజర్వాయర్లలో చుట్టుపక్కల నుంచి సీవరేజ్ వాటర్ అప్పుడప్పుడు వస్తుందని జలాశయానికి రెండు వైపులా ఎస్టీపీలు నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు.మరో ఆరు నెలల్లో ఆ ఎస్టీపీలు పూర్తయితే ఆ ప్రాంతంలోని నుంచి వచ్చే సీవరేజ్ ని కూడా 100 శాతం ట్రీట్మెంట్ చేయడానికి వెసులుబాటు దొరుకుతుందని ఎండీ వివరించారు.అలాగే ఉస్మాన్ సాగర్ ఎలాంటి వ్యర్థాలు కలవలేదని,ఈ ఘటనపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ఐఎస్ ప్రమాణాలతో మూడంచెల క్లోరిన్ ప్రక్రియ ద్వారా నీటి సరఫరా జరుగుతుందని,కాబట్టి మనకి నాకు డ్రింకింగ్ వాటర్ కి సంబంధించిన ఎలాంటి ప్రాబ్లం లేదని అన్నారు.జలమండలి గండిపేట నీటిని ఆసిఫ్ నగర్,మీరాలం వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లకు తరలించి ప్రతి గంటకు నీటి ప్రమాణాలను పరీక్షిస్తామని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి వెల్లడించారు.అక్కడ నీటి సరఫరాలో జలమండలి ఇప్పటికే మూడంచెల క్లోరినేషన్ ప్రక్రియ పద్ధతిని అవలంబిస్తుందని ఆయన తెలిపారు.మొదటి దశలో నీటి శుద్ధి కేంద్రాల (డబ్ల్యూటీపీ) వద్ద,రెండో దశలో మెయిన్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల (ఎంబీఆర్) వద్ద,చివరగా సర్వీస్ రిజర్వాయర్ల వద్ద బూస్టర్ క్లోరినేషన్ ప్రక్రియ జరుగుతుందని పేర్కొన్నారు.దీంతో పాటు ప్రజలకు సరఫరా అవుతున్న నీటిలో కచ్చితంగా 0.5 పీపీఎం క్లోరిన్ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వివరించారు.నగర ప్రజలకు శుద్ధమైన నీరు అందించేందుకు ఇండియన్ స్టాండర్డ్ (ఐఎస్ - 10500-2012)ప్రమాణాల్ని పాటిస్తూ..శాస్త్రీయంగా తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలనూ తీసుకుంటామని చెప్పారు.ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విజ్ఞప్తి చేశారు.తాగునీటి వనరులను కలుషితం చేసే ఏ చర్యలనైనా బోర్డు సహించబోదని.. అలాంటి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిఘా పెంచుతుమని ఈ సందర్భంగా అశోక్ రెడ్డి అన్నారు.జలాశయాల పరిసరాల్లో ఎవరైనా అక్రమంగా వ్యర్థాలను పారబోస్తున్నట్లు గమనిస్తే,వెంటనే స్థానిక అధికారులకు లేదా జలమండలి 155313 కస్టమర్ కేర్ నంబర్‌కు సమాచారం అందించాలని బోర్డు కోరుతోంది.

## బీమా రంగంలో 100 విదేశీ ప్రత్యక్ష పెట్టబడులపై నిరసన



హైదరాబాద్, డిసెంబర్ 18(నమస్తే ఉదయం) భీమా రంగంలో 100 విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను నిరసిస్తూ గురువారం నగరంలోని సచివాలయం వద్దగల ఎల్ఐసి ప్రధాన కార్యాలయం ముందు ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్న భోజన సమయం లో ఉద్యోగులంతా కలిసి ఈ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ లోక్ సభ లో ప్రవేశపెట్టిన సబ్కా బీమా సబ్కా రక్ష సవరణ బిల్లు ప్రజాహితాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆరోపించారు. భీమా రంగంలో నూరు శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతి ఇవ్వడం ద్వారా భారత దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందన్నారు. దీంతో పాలసీదారునికి ఎలాంటి లాభం లేదన్నారు. ఈ విధానంతో విదేశీ మూలధనం భారతదేశపు పొదుపులపై అత్యంత ప్రభావం చూపుతుందన్నారు. ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు.లేని ఎడల రానున్న రోజుల్లో భీమా రంగంలోని ఉద్యోగులమంతా కలిసి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమం లో వందలాది మంది ఉద్యోగులు పాల్గొని తన తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐబిఈఏ నాయకులు సిహెచ్ వెంకటాచలం, ఏఐబిఓసి నాయకులు రూపామ్ రాయి, ఎన్ సి బి ఈ నాయకులు చంద్రశేఖర్, రాజ్ కుమార్, ఫెడరేషన్ ఆఫ్ ఎల్ఐసి క్లాస్ వన్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు శ్రీకాంత్ మిశ్రా నాయకులు 3లాక్సింగ్ రాజేష్ కుమార్ సంజయ్ కుమార్ ఖాన్ దేబాసిస్ బసు చౌదరి సతోపాటు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ నల్లా కనెక్షన్లను సహించేది లేదు..

**హెచ్చరించిన జలమండలి అధికారులు**



హైదరాబాద్ (రెడ్ హిల్స్),డిసెంబర్18(నమస్తే ఉదయం) జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశాలతో అక్రమ నల్లా కనెక్షన్ దారులపై విజిలెన్స్ అధికారులు కొరడా ఝుళిపించారు.జలమండలి సరఫరా చేస్తున్న పైపులైను నుంచి అక్రమంగా నల్లా కనెక్షన్ పొందిన తొమ్మిది మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు.జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ నెంబర్ 4 (రెడ్ హిల్స్),రెడ్ హిల్స్ లో-లెవెల్ సెక్షన్ పరిధిలో సీతారాంబాగ్ ప్రాంతంలో ఇటీవల జిహెచ్ఎంసీ నూతన రోడ్డు నిర్మాణం చేపట్టింది.ఇదే అదునుగా కాలనీ తొమ్మిది మంది ఇంటికో అధికార కనెక్షన్ ఉండగా..అధికారుల అనుమతులు లేకుండా వారే స్వంతంగా మొత్తం15అక్రమ నల్లా కనెక్షన్ తీసుకున్నారు.ఈ విషయాన్ని గుర్తించిన జలమండలి విజిలెన్స్ విభాగం ఎండీ సూచనలతో అక్రమ నల్లా కనెక్షన్‌ను తొలగించడంతో పాటు అక్రమ కనెక్షన్ తీసుకున్న తొమ్మిది మందిపై కేసు క్రిమినల్ కేసులు నమోదు చేశారు.అధికారుల అనుమతులు లేకుండా అక్రమ నల్లా కనెక్షన్లు తీసుకుంటే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జలమండలి అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు .జలమండలి అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎవరైనా అక్రమంగా తాగునీటి నల్లా,సీవరేజ్ పైపులైన్ కనెక్షన్లు తీసుకుంటే..క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు.ఎవరైనా అక్రమ నల్లా,సీవరేజ్ కనెక్షన్లు గుర్తిస్తే జలమండలి విజిలెన్స్ బృందానికి 9989998100,9989987135 ఫోన్ నంబర్ల ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు.

## నాగారం సర్కిల్‌ను రెండు డివిజన్‌గా ఏర్పాటు చేయాలి: ఏనుగు రాంరెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( నాగారం సర్కిల్ ) డిసెంబర్ 18 ( నమస్తే ఉదయం ):- నాగారం సర్కిల్లో రెండు డివిజన్లు ఏర్పాటు చేయాలని టిఆర్ఎస్ నాయకులు ఏనుగు రాంరెడ్డి అన్నారు. గురువారం రాంపల్లి బిఆర్ఎస్ నాయకులు ఏనుగు రాంరెడ్డి ఆధ్వర్యంలో నాగారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ భాస్కర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణీకరణలో భాగంగా నాగారం మున్సిపాలిటీ గ్రేటర్ హైదరాబాదులో కలపడాలని ఏకీభవిస్తున్నామన్నారు. నాగారం సర్కిల్లో రెండు డివిజన్లుగా ఏర్పాటు చేస్తూ రాంపల్లి ని ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేయాలని వినూత్పత్ రూమ్ ద్వారా డిప్యూటీ కమిషనర్ కు విన్నవించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అశోక్, ఎన్ శంకర్ రెడ్డి, నాగారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ శ్రీనివాస్ గౌడ్, వర్కల పెంటయ్య, నాగేష్ గౌడ్, సురేందర్, కే రామ్ రెడ్డి, కే లక్ష్మారెడ్డి, రాజశేఖర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు

**నిర్వహణలో భాగస్వామ్యం అయిన అన్ని శాఖల అధికారులకు అభినందనలు**

**సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18(నమస్తే ఉదయం): మూడు దశల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లా లో ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఎన్నికల నిర్వహణ లో బాధ్యత యుతంగా పని చేసిన వివిధ శాఖల అధికారులను కలెక్టర్ అభినందించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియ ను పకడ్బందీగా నిర్వహించేందుకు సహకరించిన పోలీస్, రెవిన్యూ, పంచాయతీ, విద్య శాఖ, మాస్టర్ ట్రైనర్ లకు, పిఓ, ఏపీవో, మైక్రో అబ్జర్వర్ లకు, జోనల్, రూట్ అధికారులకు, హెల్త్, అంగన్వాడీ టీచర్లకు, విద్యుత్, జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ ఇలా ఎన్నికల విధుల్లో భాగస్వామ్యం అయిన అన్ని శాఖల అధికారులకు అలాగే ఎన్నికలకు సంబందించిన వివిధ అంశాల పైన విస్తృత కవరేజ్ ఇచ్చిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారు మీరు ఏ పార్టీలో ఉన్నారు?:

**మైలార్ దేవుపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు సూరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి**



రాజేంద్రనగర్, డిసెంబర్ 18 (నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఏ పార్టీలో ఉన్నారు స్పష్టం చేయాలని మైలార్ దేవుపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు సూరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ...నిన్న తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నామని చెప్పుకుంటున్న ఐదుగురు ఎమ్మెల్యాలకు ఎలాంటి ఆధారాలు లేవు అని స్పష్టంగా చెప్పారు.ఈ సందర్భంలో నేను ఒక ప్రశ్నను స్పష్టంగా అడుగుతున్నాను:రాజేంద్రనగర్ ఎమ్మెల్యా టి. ప్రకాశ్ గౌడ్ - మీరు ఏ పార్టీకి చెందినవారు? వెల్లడించాలని కోరారు.ప్రకాశ్ గౌడ్ ప్రజలతో రాజకీయ నాటకం ఆడుతున్నారని వినయ్ కుమార్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. రాజేంద్రనగర్ ప్రజలకు మీరు ఏ పార్టీలో ఉన్నారో స్పష్టంగా చెప్పాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు.ఏళ్ల తరబడి రాజేంద్రనగర్‌లో అభివృద్ధి అనే మాటే కనిపించడం లేదన్నారు.రోడ్లు, డ్రైనేజ్, మౌలిక సదుపాయాలు పట్టించుకోకుండా షాప్ ఓపెనింగ్స్, పెళ్లిళ్లు, ఫంక్షన్లు అటెండ్ కావడమే మీ రాజకీయమా? ఆయన ప్రశ్నించారు. ప్రజల సమస్యలపై మీకు శూన్యమైన ఆసక్తి ఉందన్నారు.రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా టి. ప్రకాశ్ గౌడ్ పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు.


సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులకు సన్మానం చేసి వాగ్దానాలను అందచేసిన పాస్టర్ ఎం అరుణ్ కుమార్

## జేసీఈఎల్ఎం చర్చి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

బుద్వేల్, డిసెంబరు 18 (నమస్తే ఉదయం) : సర్వలోకానికి సంతోషం పంచిన గొప్ప దేవుడు యేసయ్య అని జీసస్ క్రైస్ట్ ఎటర్నల్ లైఫ్ మినిస్ట్రీస్ (జేసీఈఎల్ఎం) వ్యవస్థాపకులు , పాస్టర్ ఎం అరుణ్ కుమార్ అన్నారు. రాజేంద్రనగర్ లోని చర్చి ఆవరణలో గురువారం సెమి క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. దయాలసిస్ తో బాధపడుతున్న వారికి బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాస్టర్ ఎం అరుణ్ కుమార్ మాట్లాడుతూ, యేసయ్య మార్గంలో ఉన్నవారికి ఆయన సంతోషాన్ని ఇస్తారన్నారు. యేసయ్య ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, నిత్యుడగు తండ్రి, బలవంతుడగు దేవుడు, సమాధానకర్త అని గుర్తు చేశారు. అనారోగ్యంతో ఉన్న వారు ఆయన మార్గంలో నడుచుకుంటే వారికి ఆరోగ్యం లభిస్తుందన్నారు. యేసయ్య మార్గంలో ఉన్న వారికి సంతోషం, సమాధానం, నిత్యజీవం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యురాలు డాక్టర్ స్వప్న పాటలు పాడి దేవుని మహిమ పరిచారు. తన జీవితంలో యేసయ్య చేసిన గొప్ప కార్యాలను గురించి ఆమె వివరించారు. నిర్వాహకులు బ్రదర్ గుంటి సురేష్, పాస్టర్ జెర్రీ, హమ్సెంగ్, రవి జేసు రాజ్, శాంతమ్మ లు ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. సెమి క్రిస్మస్ వేడుకలలో ఖానాపూర్ మాజీ సర్పంచ్, గండిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామేశ్వరం నర్సింహ్మా, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గంగని మహేందర్, తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు సురేందర్ మాదిగ, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు డాక్టర్ వి శ్రీరాములు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు వి ఎస్ రాజు, షాబాద యాదగిరి. దళిత సంఘాల నాయకులు పంబాల రాజు, గొడుగు సంజీవ, ఎ మహేందర్, కోరని కుమార్, జేమ్స్, బ్రదర్ నోవా, దాసు తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

బుద్వేల్, డిసెంబరు 18 (నమస్తే ఉదయం): నగర శివారులోని హిమాయత్ సాగర్ లో గల ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ సైన్సెస్ లో 2025-27 విద్యా సంవత్సరానికి గాను మాస్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కోర్సులలో ప్రవేశాలకు నిర్వహించే అర్హత పరీక్ష కోసం ఈ నెల 25వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆ సంస్థ ప్రజా సంబందాల అధికారి టి శివనాగేశ్వర్ రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు చేయడానికి వయస్సుతో సంబందం లేదని, ఏదైన డిగ్రీ ఉత్తీర్ణులై ఉంటే సరిపోతుందన్నారు. ఈ నెల 28న హిమాయత్ సాగర్ లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ యూనివర్శిటీలో అర్హత పరీక్ష ఉంటుందన్నారు. ఈ కోర్సు లో హైదరాబాద్ లో 60 సీట్లు, బువనేశ్వర్ లో 30 సీట్లు ఉన్నాయన్నారు. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి యూనిసెఫ్, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ లలో ఎపిడమాలోజిస్ట్ లు గా ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఇతర వివరాలకు http://phfiiphs.ac.in లో సంప్రదించవచ్చున్నారు.

## పాతకక్షలతో ఓ వ్యక్తిపై రౌడీ షీటర్ కత్తితో దాడి

బుద్వేల్, డిసెంబరు 18 (నమస్తే ఉదయం) :మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ రౌడీ షీటర్ రెచ్చిపోయాడు. పాత కక్షలతో ఓ వ్యక్తి పై విచక్షణరహితంగా దాడి చేశాడు. ఈ సం ఘటన కు సంబందించిన వివరాలను మైలార్దేవుపల్లి ఇన్స్ పెక్టర్ సత్యనారాయణ వెల్లడించారు. బుధవారం అర్ధరాత్రి వట్టెపల్లి ప్రాంతానికి నివాసి, డ్రైవర్ గా పనిచేసే జమిల్ (30) మహమూదా హెూటల్ వద్ద ఉన్నాడు. ఆ విషయాన్ని తెలుసుకున్న షాహీన్ నగర్ నివాసి బాలాపూర్ లో రౌడీషీటర్ గా ఉండి డ్రైవర్ గా పనిచేసే సయ్యద్ సోహెల్ (25) మహమూదా హెూటల్ వద్దకు వచ్చి జమిల్ పై కత్తితో దాడి చేశాడు. సోహెల్ దాడితో జమిల్ అక్కడిక్కడే కుప్పకూలిపోయాడు. జమిల్ క్రింద పడిపోగానే సోహెల్ అక్కడి నుంచి పారిపోయాడు.స్థానికులు మైలార్దేవుపల్లి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు జమిల్ ను ఉస్మానియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. జమిల్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్స్ పెక్టర్ సత్యనారాయణ లు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. రౌడీషీటర్ సయ్యద్ సోహెల్, జమిల్ కు మద్య ఉన్న పాతకక్షలు ఈ దాడికి కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

## ఇద్దరి మరణానికి కారణమైన డ్రైవర్, కారు యజమానిపై కేసు నమోదు

బుద్వేల్, డిసెంబరు 18 (నమస్తే ఉదయం) : రోడ్డు పక్కన గుడిసెలో నిద్రిస్తున్న తండ్రి కొడుకుల మరణానికి కారణమైన ఇన్నోవా కారు డ్రైవర్ సయ్యద్ హుస్సేన్ (22) తో పాటు కారు యజమాని ని మైలార్దేవుపల్లి పోలీసులు గురువారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. మద్యప్రదేశ్ కు చెందిన ప్రభు మహరాజ్ తన ఇద్దరు కుమారులతో బ్రతుకుదెరువు కోసం నగరానికి వచ్చి కాటేదాన్ లో ఉంటున్నాడు. దుర్గానగర్ సమీపంలో రోడ్డు పక్కన చిన్న గుడిసె వేసుకుని అక్కడ స్వెట్టర్లు విక్రయిస్తు జీవనం సాగిస్తు న్నారు. మంగళవారం దుకాణం మూసిన తర్వాత పడుకున్న వారిపై కి ఇన్నోవా కారు దూసుకువెళ్లింది. ఈ ప్రమాదంలో ప్రభు మహారాజ్ (60), ఆయన కుమారుడు దీపక్ (25) మృ తి చెందారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండ సయ్యద్ హుస్సేన్ వాహనాన్ని నడిపి ఈ ప్రమాదానికి కారణమయ్యాడని పోలీసుల విచారణ లో తేలింది. దీంతో సయ్యద్ హుస్సేన్ తో పాటు కారు యజమాని ని అరెస్ చేసి రిమాండ్ కు తరలించారు.

## స్టైఫండ్ పెంచుతామని ప్రొసిడింగ్స్ ఇచ్చారు.. మరిచిపోయారు

బుద్వేల్, డిసెంబరు 18 (నమస్తే ఉదయం) : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం లో పీజీ, పీహెచ్ డీ విద్యార్థులకు నెల నెల ఇచ్చే స్టైఫండ్ లు పెం చాలని విద్యార్థులు కోరుతున్నారు. ప్రతి సంవత్సరం ఫీజు లు పెంచుతున్న వ్యవసాయ వర్శిటీ ఉన్నాతాధికారులు తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు కావస్తున్నా స్టైఫండ్ మాత్రం పెంచడం లేదన్నారు. విద్యార్థులు ఇటీవల కాలంలో చేసిన నిరసనలకు దిగి వచ్చిన వర్శిటీ యాజమాన్యం పీజీ విద్యార్థులకు 20 నెలల పాటు నెలకు రూ. 5వేలు ఇచ్చే స్టైఫండ్ ను 24 నెలల పాటు నెలకు రూ.12వేలుగా పెంచుతామని 2025 ఆగస్టు 13న ప్రొసిడింగ్స్ నెంబరు 30296/ఏసీఏడి/ఏ1/2025-26 ను విడుదల చేశారన్నారు. ఐదు నెలలు కావస్తున్నా పెంచిన స్టైఫండ్ ను ఇవ్వడం లేదన్నారు. అదే మాదిరిగా పీహెచ్ డీ విద్యార్థులకు 25 నెలల పాటు ప్రస్తు తం నెలకు ఇస్తున్న రూ.7వేలను 36 నెలల పాటు నెలకు రూ.15వేలు పెంచుతామని చె ప్పారన్నారు. అవి కూడా ఇవ్వడం లేదన్నారు. అదికారులు ఇచ్చిన ప్రొసిడింగ్స్ కేవలం పేపర్లకు మాత్రమే పరిమితమైనాయన్నారు. ప్రశ్నిస్తే పగబడుతున్నారన్నారు. విద్యార్థులకు స్టైఫండ్ పెంచే విషయమై ఆలోచించి న్యాయం చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

# 11వ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభం

**క్రీడలతో...శారీరక, మానసిక దృఢత్వం పెంపు**

**విద్యార్థులలో క్రమశిక్షణ, ఏకాగ్రత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే లక్ష్యం**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**






జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18 (నమస్తే ఉదయం):తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో జనగామ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో గురువారం 11వ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, జెండా ఆవిష్కరణ చేసారుఅనంతరం టార్చ్ రిలేను వెలిగించి క్రీడా పోటీలను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థుల నుండి కలెక్టర్ మార్చ్‌పాస్ట్ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా క్రీడా మీట్స్‌కు వచ్చిన విద్యార్థులను అభినందించారు. జనగామ జిల్లాలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించుకోవడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే కాకుండా నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తాయని తెలిపారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, అందరూ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ కనబర్చాలని సూచించారు.ప్రిన్సిపాళ్లు, సిబ్బంది విద్యార్థులను సమర్థంగా చూసుకోవాలని, పీడి లు నిష్పక్షపాతంగా పోటీలను నిర్వహించాలని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనే లక్ష్యంతో విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు.విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని పేర్కొన్నారు. గురుకులాల నుండి ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన పూర్ణ ఆనంద్ వంటి ఆదర్శ వ్యక్తులను మార్గదర్శకులుగా తీసుకొని క్రీడల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ సొసైటీ జాయింట్ సెక్రటరీ బి. సక్రు నాయక్, డిఎస్సిడిఓ డాక్టర్ బి. విక్రమ్, డిఐఈఓ కే.జితేందర్ రెడ్డి, ఎంఈఓ జి. శంకర్ రెడ్డి , టిజిఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ మల్టీజోన్-1 ఆఫీసర్, హెచ్.అరుణకుమారి, మల్టీజోన్-1, జోనల్ ఆఫీసర్-5, పి.ఎస్. విద్యారాణి, ప్రిన్సిపాల్ పి. శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ అలగోని నరసింహులు గౌడ్ , వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జి. శ్రీనివాస్ పీడీ, డి. కిషన్ పీడీ, అలాగే వివిధ కళాశాలల నుండి వచ్చిన పీడీలు, పీఈటిలు పాల్గొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంక్షేమ గురుకులాల నుండి వచ్చిన విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేశాయి.



# గువ్వలదిన్నె ఉప సర్పంచ్‌గా మల్లేష్ గౌడ్

కేటి దొడ్డి, డిసెంబర్ 18(నమస్తే ఉదయం) కేటిదొడ్డి మండలం గువ్వలదిన్నె గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఆంజనేయులు ప్యానల్ అభ్యర్థి 6వ వార్డు సభ్యుడు మల్లేష్ గౌడ్ ఉప సర్పంచ్ గా ఎన్నికయ్యారు.మొదటి విడత లో భాగంగా ఈనెల 11న గువ్వలదిన్నె గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు జరిగాయి. సర్పంచ్ గా ఆంజనేయులు తో పాటు 10 మంది వార్డు సభ్యులు ఎన్నికయ్యారు. సర్పంచ్ ఎన్నిక పూర్తయినంతరం అదే రోజు ఉప సర్పంచ్ ఎన్నిక జరగాల్సి ఉండగా ఉప సర్పంచ్ పదవి కోసం పలువురు పోటీ పడడంతో కోరం లేకపోవడంతో అధికారులు వాయిదా వేశారు. గురువారం గువ్వలదిన్నె గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉపసర్పంచ్ ఎన్నిక కోసం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు సమావేశం నిర్వహించి ఉపసర్పంచ్ గా మల్లేష్ గౌడ్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన ఉపసర్పంచ్ ను వార్డు సభ్యులు అభినందించారు.



# డిసెంబర్ 20 నుండి యాప్‌తో యూరియా బుకింగ్

**రైతులకు యూరియా బుకింగ్ సౌలభ్యం కోసం ఒక ప్రత్యేక మొబైల్ యాప్..**

**ఇంటి నుంచే యూరియా బుకింగ్**

**యూరియా పంపిణీలో పారదర్శకత**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18(నమస్తే ఉదయం): యాప్ ద్వారా యూరియాని బుక్ చేయడం ద్వారా రైతులకు యూరియా సాఫీగా సమర్థవంతంగా అందుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.యూరియా బుకింగ్ యాప్ అమలుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సమన్వయ కమిటీ సమావేశాన్ని గురువారం ఏర్పాటు చేసిడీలర్లు, ఏఓ లు, ఎడిఎ లు, ఎఈఓ లు, పిఓ లు, డిఏఓ, డీసీఓ, డిఎం -మార్కుఫెడ్ తో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా స్లాట్ బుకింగ్ విధానం, రైతుల నమోదు ప్రక్రియ, పంట విస్తీర్ణం ఆధారంగా యూరియా కేటాయింపులు, యూరియా పంపిణీలో పాటించాల్సిన నియమ నిబంధనలపై విస్తృతంగా చర్చించి అన్ని స్టేక్‌హోల్డర్లకు స్పష్టత కల్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ యూరియా పంపిణీలో పారదర్శకత, సమర్థవంతమైన నిర్వహణ లక్ష్యంగా యూరియా బుకింగ్ యాప్ దోహదపడుతుందన్నారు. డిసెంబర్ 20వ తేదీ నుంచి జిల్లాలో యూరియా అమ్మకాలు పూర్తిగా యూరియా బుకింగ్ యాప్ ద్వారానే జరగాలని, ఆఫ్‌లైన్ ద్వారా యూరియా అమ్మకాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదన్నారు. జిల్లాలోని ప్రతి యూరియా విక్రయ కేంద్రంలో రైతు రిజిస్టర్ నిర్వహణ తప్పనిసరి అని, యూరియా పొందే ప్రతి రైతు పేరు, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, పంట వివరాలు, యూరియా బుకింగ్ ఐడీని తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. రైతు రిజిస్టర్ నిర్వహణలో నిర్లక్ష్యం జరిగితే సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు యూరియా పొందాలంటే ముందుగా యూరియా బుకింగ్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలని, జిల్లా పరిధిలో నమోదైన ఏ డీలర్ వద్దైనా రైతులు యూరియా పొందవచ్చన్నారు. రైతుల పంట అవసరాలను దృష్టిలో ఉంచుకొని యూరియా పంపిణీ దశలవారీగా జరుగుతుందని, యూరియా బుకింగ్ యాప్ ముఖ్యాంశాలు యూరియా అమ్మకాలు పూర్తిగా యూరియా బుకింగ్ యాప్ ద్వారానే నిర్వహిస్తరన్నారు. రైతుల ఆధార్ ఆధారిత నమోదు తప్పనిసరని, నాన్-పట్టా భూముల వివరాలు కూడా యాప్‌లో నమోదు చేయాలన్నారు.రైతు వివరాల ధృవీకరణ అనంతరం ఓటీపీ ద్వారా మాత్రమే యూరియా జారీ చేయబడుతుందని, ప్రతి డీలర్ ప్రత్యేక రైతు రిజిస్టర్ నిర్వహించి, రైతు వివరాలు, బుకింగ్ ఐడీ నమోదు చేయాలన్నారు. పంట విస్తీర్ణం ఆధారంగా యూరియా పరిమితులు నిర్ణయించడం జరుగుతుందని...


0-1 ఎకరం : 1 స్లాట్

1-5 ఎకరాలు : 2 స్లాట్లు (15 రోజుల విరామంతో)

5-20 ఎకరాలు : 3 స్లాట్లు (ప్రతి స్లాట్‌కు 15 రోజుల విరామం)

20 ఎకరాల కంటే ఎక్కువ : 4 స్లాట్లు

పాక్స్, ఎఫ్పిఓ లు, మార్క్‌ఫెడ్, ఇతర సహకార సంస్థల ద్వారా యూరియా పంపిణీ కూడా ఇదే విధానంలో జరుగుతుందన్నారు. యూరియా నిల్వలను జిల్లాలో అవసరాన్ని బట్టి సమతుల్యంగా పంపిణీ చేస్తారని. యూరియా బుకింగ్ చేసిన 48 గంటల లోపు రైతులు యూరియా తీసుకోవాలన్నారు. కలెక్టర్ ఎఈఓ లకు ప్రత్యేకంగా ఆదేశిస్తూ గ్రామస్థాయిలో రైతులకు యూరియా బుకింగ్ యాప్‌పై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. రైతులు యాప్‌ను పూర్తిగా అలవాటు చేసుకునే వరకు నిరంతరం మార్గనిర్దేశం చేయాలన్నారు. ఈ యూరియా బుకింగ్ యాప్ అమలుతో యూరియా పంపిణీలో పారదర్శకత పెరిగి, దుర్వినియోగానికి అడ్డుకట్ట పడుతుందని, రైతులకు సమయానికి యూరియా అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, జిల్లాలోని డీలర్లు, మండల వ్యవసాయ అధికారులు , అసిస్టెంట్ డైరెక్టర్లు ఆఫ్ అగ్రికల్చర్ (ఎడిఎ లు), వ్యవసాయ విస్తరణ అధికారులు (ఎఈఓ లు), రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్పిఓ లు) ప్రతినిధులు, జిల్లా సహకార అధికారి (డీసీఓ) జిల్లా మేనేజర్ - మార్క్‌ఫెడ్ (డిఎం -మార్కుఫెడ్) పాల్గొన్నారు.



## గద్వాల ఎమ్మెల్యే తీరుపై మండిపడిన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు

బీఆర్ఎస్ పార్టీ గుర్తు పై గెలుపొందిన గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ఇంకా తాను బీఅర్ఎస్ లోనే ఉన్నానంటూ... అభివృద్ధి కోసమే తాను సీఎం రేవంత్‌రెడ్డిని కలిశానని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని, అది ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ బాసు హన్మంతునాయుడు ఇంచార్జ్ మండిపడ్డారు. గురువారం గద్వాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో బాసు హన్మంతునాయుడు మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ తాను ఇంకా బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నా అని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గత సెప్టెంబర్ నెలలో బీఅర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కేటీఆర్ గద్వాల్ పర్యటనలో భాగంగా నిర్వహించిన సభలో ఎందుకు పాల్గొన్నలేదని ప్రశ్నించారు...? అదేవిధంగా గ్రామ పంచాయతీ ఎన్నిలల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మీ ఫోటో పెట్టుకొని గ్రామాలలో ప్రచారం చేసి,గెలిచిన సర్పంచులను కాంగ్రెస్ సర్పంచులే అని బహిరంగా చెప్పుకుంటున్న గద్వాల ఎమ్మెల్యే..,ఈరోజు నేను ఇంకా బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నా అని పూటకోమాట మారుస్తున్నారని ముడిపడ్డారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ లోనే ఉంటే పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలకు,సభలకు ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు...?ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నాడో కూడా ప్రజలకు తెలియకపోవడంతో నియోజకవర్గ ప్రజలు అయోమయంలో ఉన్నారన్నారు. స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని తెలిపారు. సాంకేతికతను అడ్డుపెట్టుకుని వారిని తాత్కాలికంగా కాపాడినా ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదన్నారు... ఈ కార్యక్రమంలో నాయకులు రాజారెడ్డి,బీచుపల్లి,వెంకటేష్ నాయుడు,మోనేష్,శేఖర్ నాయుడు,గంజిపేట రాజు,తిమ్మప్ప గౌడ్,జాంపల్లి భరత్ సింహారెడ్డి, మున్నూరు వీరారెడ్డి, అంజి, రజినీబాబు,గంగాధర్, గోవర్ధన్,చిన్న యాదవ్,రాజు,మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ మాట్లాడవద్దని తల్లి మందలించడంతో ఓ బాలిక ఆత్మహత్య

బుద్వేల్, డిసెంబరు 18 (నమస్తే ఉదయం) : తరచు ఫోన్ మాట్లాడుతున్నావని తల్లి మందలిం చడంతో మనస్థాపానికి గురైన ఓ 16 సంవత్సరాల మైనర్ బాలిక సీలింగ్ ఫ్యాన్ కు చున్నీ తో ఉరి వేసుకుంది. ఈ సంఘటన గురువారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఈ విదంగా ఉన్నాయి.... 16 సంవత్సరాల బాలిక తరచు ఫోన్ లో మాటాడుతుండటంతో తల్లి గురువారం ఉదయం ఆ బాలికను మందలించింది. అనం తరం తల్లి పనికి వెళ్లిపోయింది. మద్యాహ్నం ఇంటికి రాగా కూతురు సీలింగ్ ఫ్యాన్ కు చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన ఆమె అత్తాపూర్ పోలీసులకు సమాచారం అం దించింది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్ధం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు లో ఉంది.




## బాలల సంక్షేమం అందరి బాధ్యత

కేటీ దొడ్డి, డిసెంబర్ 18(నమస్తే ఉదయం) బాలాల సంరక్షణ అందరి బాధ్యత అని 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ శివలీల అన్నారు. గురువారం కేటీ దొడ్డి కేజీబీవీలో మహిళా , శిశు సంక్షేమ శాఖ 1098 చైల్డ్ హెల్ప్ లైన్ ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలు, బాలల సంక్షేమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ శివలీల మాట్లాడుతూ బాలల సంక్షేమం కోసం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అను టోల్ ఫ్రీ నెంబర్ దేశవ్యాప్తంగా పనిచేస్తుందని, 24 గంటలు సేవలు అందించే ఉచిత హెల్ప్ లైన్ నెంబర్ అని అన్నారు. పిల్లలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పెరగాలని ఆకాంక్షించారు. సమాజాభివృద్ధికి ఒక మంచి భవిష్యత్తును అందించాలంటే బాల్య వివాహాలను కచ్చితంగా నిర్మూలించాలని ఈ చట్టం యొక్క ఉద్దేశం అని అన్నారు. బాలల లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2012 గురించి వివరిస్తూ ఈ చ ట్టం బాలలకు రక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ వాడటం వల్ల మనకు యాప్ లను ఇన్స్టాల్ చేసుకుని అ పరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవద్దు అని ఫొటోస్ గాని పర్సనల్ డీటెయిల్స్ కానీ వివిధ రకాలైన యాపిల్ లో అప్లోడ్ చేస్తే మన సమాచారం అంతా బయట వ్యక్తులకు వెళ్తుందన్నారు. బేటి బచావో బేటి పడావో పథకం గురించి మరియు మహిళల సాధికారత గురించి వివరించారు.. ఈ కార్యక్రమంలో డీసిపీయు సోషల్ వర్కర్ పద్మ, కళావతి చైల్డ్ హెల్ప్లైన్ కేసు వర్కర్ సరోజ, కేజీబీవీ ఎస్ఓ పద్మావతి, సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కాలు జారీ క్రింద పడి ఓ వ్యక్తి మృతి

బుద్వేల్ డిసెంబరు 18 (నమస్తే ఉదయం): కాలు జారీ క్రింద పడిన ఓ వ్యక్తిని ఆసుపత్రికి తరలించగా ఆయన మరణించాడు. ఈ సంఘటన గురువారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ భరత్నగర్ లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఈ విదంగా ఉన్నాయి ....మహబూబ్ నగర్ జిల్లా గండేడ్ కు చెందిన దామం అంజయ్య (42) కుటుంబంతో కలసి భరత్ నగర్ లో నివాసం ఉంటున్నాడు. గతంలో ఆయనకు ఒక సారి గుండెపోటు వచ్చింది. గురువారం ఉదయం తాను ఉంటున్న ఇంట్లో కాలు జారీ క్రింద పడ్డాడు. ఆయనను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ఆయన మృతి చెందాడు. కేసు ను అత్తాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం నూతన సర్పంచులు బాధ్యతాయుతంగా పనిచేయాలి: మంత్రి వాకిటి శ్రీహరి

మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన ఈర్లదిన్నె గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్, వార్డ్ సభ్యులు



నూతన సర్పంచ్ వెంకటమ్మ వెంకటరెడ్డి, వార్డ్ సభ్యులను సన్మానించిన మంత్రి శ్రీహరి



**మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన నూతన సర్పంచ్ లు**

అమరచింత, డిసెంబర్18 (నమస్తే ఉదయం)గాంధీజీ కలలు కన్న గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నూతనంగా గెలిచిన సర్పంచులు కృషి చేయాలని రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధకశాఖ మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. గురువారం అమరచింత మండలం ఈర్లదిన్నె గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన గ్రామ సర్పంచ్ చుక్క వెంకటమ్మ వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ మొరెడ్డి లక్ష్మమ్మలతో పాటు వార్డు మెంబర్లు మక్తల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ లను, వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... గ్రామాలలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి నూతన సర్పంచ్ లను కోరారు. పంచాయితీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారని పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వానికి ధోకా లేదన్నారు. నూతన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమరచింత మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , మాజీ సర్పంచ్ చుక్క చిన్న ఆశిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చుక్క వెంకట్ రెడ్డి ,వార్డు మెంబర్లు మొరెడ్డి సహదేవులు, చుక్క లింగారెడ్డి, గడ్డల సహదేవమ్మ, మున్నెప్ప, శివలింగమ్మ, కుంచెరవి, మొరెడ్డి దామోదర్‌రెడ్డి, నాయకులు మొరెడ్డి వెంకట్ రెడ్డి, మొరెడ్డి ప్రభాకర్, వదిగడ్డ చిన్న వెంకటయ్య, శివన్న, ఆటో శివన్న, నల్లారెడ్డి,రామిరెడ్డి, చుక్క చెన్నారెడ్డి, సుదర్శన్, ఆంజనేయులు, తిరుపతయ్య, లక్ష్మీనారాయణ, చుక్క సుజాత, చెన్నమ్మ, సత్యమ్మ , గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి కటాక్షం అందరిపై ఉండాలి: కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ సర్కిల్, చిల్కానగర్ ) డిసెంబర్ 18 ( నమస్తే ఉదయం ):- అయ్యప్ప స్వామి కటాక్షం అందరిపై ఉండాలని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం చిలకనగర్ డివిజన్ గణేష్ నగర్ లో సాయి సుచరిత్ర ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కటాక్షం అందరి మీద వుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములతో పాటు,అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా:ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( నాచారం డివిజన్ ) డిసెంబర్ 18 ( నమస్తే ఉదయం ):- ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నాచారం డివిజన్లో 71 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో పాటు స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ లు కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం డివిజన్ భవాని నగర్ లో 40 లక్షల రూపాయలతో నూతన సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు.నాచారం ఓల్డ్ విలేజ్లో 8 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులు, ఎర్రకుంటలోని ఎల్బీఎస్ కమ్యూనిటీ హాల్ రోడ్డు లో 23 లక్షల రూపాయల నిధులతో నూతన సిసి రోడ్డు నిర్మాణా పనులు చేపట్టామన్నారు. కేవలం రెండు నెలల కాలంలోనే నాచారంకి సుమారు 9 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించినట్లు చెప్పారు. నాచారం రైతు బజార్ పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో నాచారం డివిజన్లోని పేద మధ్యతరగతి ప్రజలు చిన్నచిన్న శుభకార్యాలు చేసుకోవడానికి వీలుండేలా మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ను త్వరలోనే నిర్మాణ పనులు చేపడుతామని చెప్పారు.మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ బాలకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ వినీత్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ నాచారం డివిజన్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నాచారం ఓల్డ్ విలేజ్ గ్రామ పెద్దలు, నాచారం సీనియర్ సిటిజన్స్ ఎర్రకుంట బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తా:దూడల సూర్యతేజ గౌడ్..



కాప్రా సర్కిల్ బి ఆర్ ఎస్ వి అధ్యక్షులుగా నియామక పత్రాలు అందుకున్న దూడల సూర్యతేజ గౌడ్...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( కాప్రా సర్కిల్ ) డిసెంబర్ 18 ( నమస్తే ఉదయం): విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని ఉప్పల్ నియోజకవర్గ కాప్రా సర్కిల్ బి ఆర్ ఎస్ వి అధ్యక్షుడు దూడల సూర్యతేజ గౌడ్ అన్నారు. గురువారం ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఉప్పల్ నియోజకవర్గ కాప్రా సర్కిల్ వి ఆర్ ఎస్ వి అధ్యక్షుడిగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సూర్య తేజ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం శ్రమిస్తానని అన్నారు. కాప్రా సర్కిల్ వి ఆర్ ఎస్ వి అధ్యక్షుడిగా నియమించినందుకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టత కోసం, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, అలాగే బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని చెప్పారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులు గెల్లు శ్రీనివాస్,తేలకలపల్లి జయకృష్ణ, సంపత్, దినేష్ లకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలోసదాశివ, రామ్ రెడ్డి, సురేష్, నరేందర్, ధనుష్, నల్ల సందీప్, సుచిత్, సందీప్, నవీన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## రాంపల్లిని ప్రత్యేక డివిజన్గా నియమించాలి:అరిగే రాములు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( నాగారం సర్కిల్ ) డిసెంబర్ 18 ( నమస్తే ఉదయం ):- నాగారం సర్కిల్లోని రాంపల్లి ని ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేయాలని రాంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అడిగే రాములు అన్నారు. గురువారం రాంపల్లి ని ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేయాలని నాగారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ భాస్కర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అడిగే రాములు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంపల్లి ని ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేయాలని వినతిపత్రం ద్వారా డిప్యూటీ కమిషన్ను కోరినట్లు చెప్పారు. పట్టణాభివృద్ధిలో భాగంగా నాగారం మున్సిపాలిటీ డివిజన్ గా ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. జనాభా ప్రాతిపదికన రాంపల్లి ని ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటుచేసి ప్రజల సౌకర్యాలను మెరుగుపరచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎలసాని భూమయ్య యాదవ్, నాగారం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పొట్ట విగ్నేశ్వర్, పొట్ట నరసింహారావు, గోపాల్, అరిగి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ చెరువుకు బౌండరీ ఏర్పాటు చేయండి

### ఎఫ్టిఎల్, బఫర్ జోన్ ను అధికారులు నిర్ణయించి ఫెన్సింగ్ ను ఏర్పాటు చేయండి

### ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా తాము అభివృద్ధి చేస్తాం....తులసి వనం వాసులు



కూకట్ పల్లి, డిసెంబర్ 18 (నమస్తే ఉదయం) శేరిలింగంపల్లి నియోజక వర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో భవ్య తులసీవనం అపార్ట్మెంట్ వాసులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. సేవ్ అవర్ లేక్ పేరిట ప్లకార్డ్లతో అపార్ట్మెంట్ లో నివాసం ఉండే అపార్ట్మెంట్ వాసులు ఎల్లమ్మ చెరువు వద్ద నిరసన తెలిపారు. చెరువులో డ్రైనేజీ నీరు కలవడంతో నానా ఇబ్బందులు పడుతున్నామని వెల్లడించారు. ఇరిగేషన్ అధికారులకు తాము ఫిర్యాదు చేసిన వెంటనే డ్రైనేజీ నీరు కలవకుండా పనులు చేపట్టారని కానీ చెరువులో ఉన్న డ్రైనేజీ నీటితో చుట్టుపక్కల దుర్వాసనతో పాటు దోమలు విపరీతంగా పెరిగి ఆసుపత్రి పాలవాల్సి వస్తుందని అన్నారు. హైడ్రా ఉన్నతాధికారులు, జిహెచ్ఎంసి, ఇరిగేషన్, హెచ్ఎండిఏ అధికారులు ముందుకు వచ్చి చెరువు కు సంబంధించి అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేయాలని కోరారు. సి ఎస్ ఆర్ లో భాగంగా భవ్య తులసివనం కన్స్ట్రక్షన్స్ వారే చెరువును అభివృద్ధి చేయడంతో పాటు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు ముందుకు వస్తామని ఈ సందర్భంగా తెలిపారు. చెరువుకు సంబంధించి ఎఫ్టిఎల్, బఫర్ జోన్ ను అధికారులు నిర్ణయించి ఫెన్సింగ్ చేసి ఇస్తే ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా తాము అభివృద్ధి చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ కె రెడ్డి, చంద్ర అల్లూరి, నాగకృష్ణ, వాసు, గణేష్, రాజిరెడ్డి, కనక దుర్గ, సువర్ణ లత, విజయ, ఈశ్వరి, నాగరాజు, కృష్ణారావు, భవ్యస్ తులసివనం, నవోదయ కాలనీ, జయ నగర్ కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అధికారంలో ఉన్నప్పుడు ఐడిపిఎల్ భూ కబ్జా గుర్తుకు రాలేదా...ఎమ్మెల్యే కృష్ణారావు?

### ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

### 2021 లోనే కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది



కూకట్ పల్లి, డిసెంబర్ 18 (నమస్తే ఉదయం) అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఐడిపిఎల్ భూ కబ్జా బాగోతాలపై విచారణ జరగకుండా చేసింది కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావువే అని ఇప్పుడు అధికారం పోయి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తన బండారం ఎక్కడ బయట పడుతుందోనని ముందుగానే గుమ్మడికాయల దొంగ ఎవరంటే సంకలు గుద్దుకున్నట్లు ఎమ్మెల్యే తానే ఐడిపిఎల్ భూములపై ముందుగా అధికారులకు లేఖ రాశానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐడిపిఎల్ భూ అక్రమాలపై మొదటగా ఫిర్యాదు చేసి విచారణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన అధికారులను కోరింది తానేనని పేర్కొన్నారు. భూ ఆక్రమణలు జోరుగా సాగుతున్న సమయంలోనే తేదీ 13-09-2021న అప్పటి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కు, తేదీ 22-10-2021న మల్కాజిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చెయ్యడం జరిగిందని పేర్కొన్నారు. అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపడితే ఎమ్మెల్యే భూభాగోతం బయటపడటం ఖాయమని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఎమ్మెల్సీ కవితకు మధ్య జరిగిన ఒప్పందాలు ఏమి జరిగాయో ఎమ్మెల్యేనే చెప్పాలని కోరారు. ఎమ్మెల్సీ కవిత ఐడిపిఎల్ భూకబ్జా విషయాన్ని అప్పుడు ఎందుకు ఎమ్మెల్యే బయటకు చెప్పలేదని పేర్కొన్నారు. ఇద్దరి మధ్యా బేరసారాలు బెడిసి కొట్టడంతోనే ఐడిపిఎల్ భూకబ్జా బండారం బయట పడిందని అన్నారు.





## ఒత్తిడి నుంచి నుంచి ఉపశమనం పొందేందుకు క్రీడలే ప్రధానం:

### వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి

రాజేంద్రనగర్ , డిసెంబర్ 18 (నమస్తే ఉదయం) దైనందిన జీవితంలో ఒడిదురుకులు సహజమని అలాగే తాము ఎంచుకున్న రంగాల్లో విజయం సాధించాలంటే ఒత్తిడిని తగ్గించుకుననే ప్రయత్నం చేయాలని అందుకు క్రీడల్లో ప్రధానంగా దోహదం చేస్తాయని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యమం విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ లోని ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని రాజ్యం ఉద్యాన కళాశాల వేదికగా 18 19వ తేదీల్లో జరిగే యూనివర్సిటీ మొట్టమొదట బోధన, బోధన సిబ్బంది ఆటలు, క్రీడలు, సంస్కృతిక, వైజ్ఞానిక పోటీలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు అలాగే సిబ్బందికి సైతం మానసికల్లాసం శారీరక ఫిట్నెస్ పెంచే అన్ని సౌకర్యాలు కల్పించేందుకు విశ్వవిద్యాలయం సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. వర్సిటీ పరిధిలోని అన్ని కళాశాలలు, ఉద్యాన పరిశోధన సంస్థలు సంస్థలలో సౌకర్యాలు కల్పిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఉద్యోగంలో భాగంగా విజయం సాధించాలంటే ఒత్తిడి సహజమేనని, అయితే ఎప్పటికప్పుడు ఆ ఒత్తిడిని జయించే ప్రయత్నాలు కూడా ముఖ్యమేనని డాక్టర్ దండా రాజిరెడ్డి అన్నారు. ప్రతి సంవత్సరం ఒక నిర్దిష్ట వారంలో ఈ యూనివర్సిటీ స్థాయి పోటీలు కచ్చితంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా సిబ్బందికి హామీ ఇచ్చారు. 12 ఆటలు, 10 సంస్కృతిక, వైజ్ఞానిక అంశాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు డీన్ అఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ డాక్టర్ జె. చీనా తెలిపారు. పరిశోధన, బోధనతో పాటు క్రీడలకు సైతం సమాన ప్రాధాన్యత ఇవ్వాలని వర్సిటీ రిజిస్టర్ డాక్టర్ ఏ. భగవాన్ సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో పరిశోధన సంచాలకులు డాక్టర్ డి లక్ష్మీనారాయణ, యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ ఎం రాజశేఖర్, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎన్. శ్రీనివాసన్, అసోసియేట్ డీన్, డాక్టర్ పి.ప్రశాంత్, ప్రొఫెసర్ పి.సైదయ్య, వీణ జోషి, డాక్టర్ పీతంగౌడ్, పోతురాజు యాదయ్య, చెంచురామయ్య, 124 మంది సిబ్బంది మహిళా, పురుష ఉద్యోగులు పాల్గొన్నారు .

## రాజేంద్రనగర్లో విశ్రాంత ఉద్యోగుల సమావేశం

బుద్వేల్, డిసెంబరు 18 (నమస్తే ఉదయం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల హక్కుల సాధన కోసం అందరం ఐక్యమత్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని రాజేం ద్రనగర్ యూనిట్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎం వై డానియేల్ అన్నారు. రాజేంద్రనగర్ యూనిట్ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన పెన్షనర్స్ డే లో ఆయన పాల్గొని ప్రసంగించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు నాగయ్య, కనకమామిడి జంగయ్య, ఎం ఎ నయీమ్ తదితరుల సహకారంతో విశ్రాంత ఉద్యోగులకు




రావాల్సిన అన్ని రకాల సదుపాయాలను తీసుకురావడానికి ప్రయత్నం చేస్తానన్నారు. విశ్రాంత ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్నా అందరం కలసి కట్టుగా వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. విశ్రాంత ఉద్యోగుల భవనం ఏర్పాటుకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోవాలని సమావేశంలో తీర్మాణం చేశారు. విశ్రాంత ఉద్యోగులకు ఒక గ్రంధాలయం, ప్రతి రోజు కూర్చోవడానికి ఒక భవనం అవసరం అన్నారు. సభ్యులందరితో మాట్లాడి విశ్రాంత ఉద్యోగుల కు వివిధ రకాల పోటీలను నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులందరిని సన్మానించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగ సంఘం కార్యదర్శి బాలక్రిష్ణ, బాబన్న, శంకర్, పి. రవి కుమార్, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డికి అయ్యప్ప స్వామి ప్రసాదం అందజేస్తున్న రమేష్ రెడ్డి

## శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి: కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, డిసెంబర్ 18 (నమస్తే ఉదయం) శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం శబరిమల మహాపాదయాత్ర విజయవంతంగా పూర్తిచేసుకుని వచ్చిన రమేష్ రెడ్డి గురుస్వామి రాజేంద్రనగర్ ఇంచార్జ్ మైలార్దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వంగా కలిసి హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి ప్రసాదం అందజేశారు.




## అనాధ పిల్లలకు అన్నదానం చేసిన శ్రీనివాస్

బండ్లగూడ, డిసెంబర్ 18 (నమస్తే ఉదయం) అనాథ పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించాడు శ్రీనివాస్.శ్రీనివాస్ చిన్న కుమారుడు గ్రీషన్ జన్మదినాన్ని పురస్కరించుకొని కుటుంబ సభ్యులు సుధీర్ ఫౌండేషన్లో నివాసముంటున్న అనాథ పిల్లల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సేవా కార్యక్రమం మానవత్వం, సేవాభావం, సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలిచి, అందరి ప్రశంసలు అందుకుంటూ ఘనంగా విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ప్రియ, ఆనంద్, విజయ శ్రీ, యశోద, ఆశా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి: కలెక్టర్ ప్రావీణ

### సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు 35 విభాగాలకు చెందిన ప్రత్యేక కోచ్ లతో క్రీడల్లో శిక్షణ

### రాష్ట్రస్థాయి 11వ స్పోర్ట్స్ మీట్ ప్రారంభించిన కలెక్టర్

పటాన్ చెరు డిసెంబర్ 18( నమస్తే ఉదయం): క్రీడలు వ్యక్తిని ఉన్నతంగా తీర్చిదిద్దడమే కాకుండా, మానసిక-శారీరక ఒత్తిడిని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం పటాన్ చెరు మండలం లోని ఇస్నాపూర్ తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ ( టి జి ఎస్ ఆర్ ఇ ఐ ఎస్ ) లో నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గురుకుల పాఠశాలలో జాతీయ జెండాతో పాటు స్పోర్ట్స్ ఫ్లాగ్ను ఆవిష్కరించారు. క్రీడాకారులతో కలిసి క్రీడా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు .రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకొని, క్రీడాకారులతో కలిసి వాలీబాల్ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి 11వ స్పోర్ట్స్ మీట్కు సంగారెడ్డి జిల్లా వేదిక కావడం ఎంతో సంతోషకరమన్నారు. నిత్యజీవితంలో ముఖ్యంగా అమ్మాయిలకు క్రీడలు, ఫిట్నెస్ అత్యంత అవసరమని తెలిపారు.పాఠశాల, కళాశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రీడల్లో ప్రావీణ్యం సాధించిన క్రీడాకారులు విద్య, ఉద్యోగాలు మాత్రమే కాకుండా జీవితంలో ఉన్నతంగా స్థిరపడేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. మూడు రోజుల పాటు జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు జిల్లాలో జరగడం హర్షించదగ్గ విషయం అన్నారు. క్రీడా పోటీల నియమ నిబంధనల ప్రకారం విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. క్రీడల ద్వారా అమ్మాయిలు శారీరక-మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి, క్రీడాశాఖ అన్ని క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్షించారు.క్రీడల్లో గెలుపుతో వచ్చే పతకాలు మాత్రమే గొప్పవి కాదని, క్రీడల్లో పాల్గొనడమే నిజమైన విజయమని విద్యార్థులకు తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులకు మూడు రోజుల పాటు జరిగే స్పోర్ట్స్ మీట్లో అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వివిధ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలను కళాశాలల్లో చదివే విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో రాణించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. 35 విభాగాలకు చెందిన నిష్ణాతులైన శిక్షకులతో విద్యార్థులకు వారికి ఆసక్తి ఉన్న క్రీడలలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వాటిలో అర్హత గల పీఈటీలు, పీడీలు, వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి . ఈ కార్యక్రమంలో గురుకుల కోఆర్డినేటర్ కల్పన, పటాన్ చెరు తహసీల్దార్ రంగారావు , అధికారులు, ప్రిన్సిపాల్ లు, పీఈటీలు, పీడీలు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థినులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733